క్లుప్తంగా

కిసాన్ సెల్ అధ్యక్షుడిగా సుల్తాన్ గోవిందరెడ్డి



జనగామ: పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా సుల్తాన్ గోవిందరెడ్డిని నియమిస్తూ ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. పదవి రావడానికి కృషి చేసిన టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య , తదితరులకు గోవిందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు లు ధర్మపురి శ్రీనివాస్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చింతకింది మల్లేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ మాజీద్, పట్టణ ప్రధాన కార్యదర్శి నోముల రాజు, నాయకులు సొడ మహేష్, రఘు ఠాకూర్ , కొండ శ్రీను, అజాజ్, ఫయాజ్ పులిగిల్ల శివ, విజయ్ ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



చిల్పూరు: విద్యాభివృద్ధి కోసం దాతలు అందించిన సహకారాన్ని ఉపయోగించుకుని జ్ఞానాన్ని పెంచుకోవాలని హెచ్‌ఎం కేతిడి నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకురాలు హిమజా రెడ్డి స్టడీ సహకారంతో మంగళవారం విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధి పల్లె రాజిరెడ్డి, ఉపాధ్యాయులు కోమలి, నరసింహారావు, ప్రకాష్, సురేష్, మూల లక్ష్మి, రాంమూర్తి, కేకే మూర్తి, వనజారాణి, రోజ, పీఈటీ వంచ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జేఏసీ పోరాటంతోనే మెడికల్ కాలేజీ

జనగామ: జిల్లా జేఏసీ పోరాట ఫలితంగానే జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేశారని జేఏసీ కన్వీనర్ మంగళ్లపల్లి రాజు అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నేడు(బుధవారం) ప్రజా సంఘాలతో కలిసి మెడికల్ కళాశాల మంజూరుపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. 15వ తేదీన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ వేళ పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహిస్తామన్నారు. మెడికల్ కళాశాల కోసం పోరాడిన ఉద్యమకారులు, ప్రజా, విద్యార్థి సంఘాలు, యువజన సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నియామకం


రవీందర్

చిల్పూరు: అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా జనరల్ సెక్రెటరీగా మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన గుర్రపు రవీందర్‌ను నియమించినట్లు సౌత్ ఇండియా అధ్యక్షుడు తాళ్లపల్లి భిక్షపతి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేలా కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు సూర్యప్రకాష్ చౌదరి, జిల్లా అధ్యక్షుడు గొంగళ్ల పరుషరాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

పశుసంపదతోనే బహుళ ప్రయోజనాలు



దేవరుప్పుల: పశుసంపదతోనే బహుళ ప్రయోజనాలు పొందుతారని శ్రీ భద్రకాళి గోశాల మండల ప్రతినిధి ఆజ్మీరా రవి సూచించారు. మంగళవారం మండలంలోని నీర్మాలలో శ్రీ భద్రకాళి గోశాల ఆధ్వర్యంలో పలువురి రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించిన అనంతరం హైస్కూల్ విద్యార్థులతో ప్లాస్టిక్ వాడకం నివారణపై ర్యాలీ నిర్వహించారు. పాడిపశువుల పరిరక్షణకు సేవలందిస్తున్న పశువైద్యురాలు సింధుప్రియ, విద్యాభివృద్ధికి పాటుపడుతున్న హెచ్‌ఎం గంగరాజు శ్రీనివాసారావును గోశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

ఆర్థికసాయం

పాలకుర్తి టౌన్: మండలంలోని గూడూరులో అనారోగ్యంతో మృతి చెందిన చెరుపెల్లి ఈదయ్య కుటుంబానికి డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 50 కేజీల బియ్యం, నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, సర్పంచ్ కొంరయ్య, సభ్యులు పాల్గొన్నారు.

సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

● ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి


మోడ్రన్ ధోబీఘాట్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ: తెలంగాణలో సంక్షేమ పథకాల జాతర కొనసాగిస్తూ... దేశంలోని అన్ని రాష్ట్రాలు కీర్తించేలా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాలతో హ్యాట్రిక్ సాధించి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని వీవర్స్ కాలనీలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మాణం చేయనున్న మోడ్రన్ ధోబీ ఘాట్‌కు ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఇక్కడకు వస్తున్నారంటే కేసీఆర్ సాధించిన ఘన విజయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, పార్లమెంటు ఎన్నికల సమయంలో కేటీఆర్‌ను సీఎం కుర్చీపై కూర్చో బెట్టి, కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో భాగంగా రాష్ట్రాల పర్యటన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, ఏఎంసీ ఛైర్మన్ బాల్దె సిద్దిలింగం, కమిషనర్ రజిత, వైస్ ఛైర్మన్ మేకల రాంప్రసాద్, నాయకులు మామిడాల రాజు. ఉడుగుల నర్సింహులు, ఉల్లెంగుల సందీప్, ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, నర్సింగ్, రాములు, అశోక్, నర్సింహులు, పాల్గొన్నారు. అలాగే వడ్లకొండ ఇరిగేషన్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన పంచాయతీ రాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ జనగామ డివిజన్ జిల్లా కార్యాలయాన్ని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ప్రారంభించారు.

బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట: జనగామ ప్రజలు ఆశీర్వదిస్తే మూడోసారి పార్టీ టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యేగా గెలుస్తానని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య క్లీనిక్‌ను ప్రారంభించారు. అలాగే కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే విషయంలో పలువురు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారికి సరైన సమాధానం చెప్పే రోజు త్వరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, వేముల వెంకట్‌గౌడ్, మల్లేశం, పూర్ణచందర్, శ్రీనివాస్ సిద్దార్థరెడ్డి, తహసీల్దార్ విశాలాక్షి పాల్గొన్నారు.

ఓటుహక్కు ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

స్టేషన్‌ఘన్‌పూర్: ఓటర్లకు ప్రజాస్వామ్య వ్యవస్థ నందు ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని శివునిపల్లి, కోమటిగూడెం, ఛాగల్లు గ్రామాల్లో స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు పోగుల సారంగపాణి, అశోక్, బీఎల్‌ఓ, కారోబార్, ఐకేపీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ దారి వివాదాన్ని తేల్చకుంటే కలెక్టరేట్ ముట్టడి


జాతీయ జెండాలతో ఆందోళన చేస్తున్న దళితులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయానికి జాతీయ రహదారి నుంచి వెళ్లే దారి వివాదాన్ని వెంటనే తేల్చాలని, జాప్యం చేస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని మండల కేంద్రానికి చెందిన పలువురు దళితులు హెచ్చరించారు. ఆలయ దారిపై ప్రశ్నించిన తమపై అకారణంగా కేసులు నమోదు చేశారని, న్యాయం చేయాలంటూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు మంగళవారం దళితులు జాతీయ జెండాలు చేతబట్టి ఆందోళన చేశారు. శాడ శ్రీనివాస్, సింగారపు సాయిలు, కర్రె నాగరాజు, బిర్రు శేఖర్, బాలయ్య పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి


వాటర్‌బాటిళ్లను పంపిణీ చేస్తున్న నర్సయ్య

దేవరుప్పుల: ప్రాథమిక విద్యలో రాణిస్తూ భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని వాసవీ క్లబ్ మండల ప్రతినిధి బెలిదె నర్సయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బెలిదె శశిరేఖమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు బెలిదె నర్సయ్య, సోమలక్ష్మి దంపతులు విద్యార్థులకు వాటర్ బాటిల్స్, స్వీట్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు ఉమారాణి ఉషారాణి, సంధ్య పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయండి


స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న రవీంద్ర ఉత్తమ్ రావు

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 17న హైదరాబాదులో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభను విజయవంతం చేయాలని ఏఐసీసీ పర్యవేక్షకులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్ర ఉత్తమ్ రావు దాల్వి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం టీపీసీసీ కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గం స్థాయి కార్యకర్తల విజయ భేరీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారు

పాలకుర్తి టౌన్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పాలనకు విసుగె చెంది దేశంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారని ఏఐసీసీ సభ్యుడు, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు రవీంద్ర ఉత్తమరావు దాల్వి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజవకర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షురాలు, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ బండ్రు శోభారాణి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పీసీసీ సభ్యులు డాక్టర్ ఎల్.లక్ష్మినారాయణనాయక్, పీసీసీ అధికార ప్రతినిధి రియాజ్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

17న విజయభేరి సభ

పాలకుర్తి టౌన్: ఈనెల 17 కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బిజయభేరి సభను విజయవంతం చేయాలని పాలకుర్తి నియోజకరవర్గ నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి కోరారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.

‘పీఏసీఎస్ సీఈఓపై చర్య తీసుకోవాలి’

జనగామ రూరల్: అవినీతి అక్రమాలకు పాల్పడిన మండంలోని కల్లెం పీఏసీఎస్ సీఈఓ మల్లేష్‌పై చర్య తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లెంలోని పీఏసీఎస్‌లో రూ.44 లక్షల వరకు అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. విధులకు హాజరు కాకుండా అక్రమాలకు పాల్పడిన మల్లేష్‌పై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీరయ్య, మీట్యా నాయక్, సాయి, ప్రకాష్, ఉప్పలయ్య, వెంకటేష్, భిక్షపతి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య


జంగిడె భాస్కర్ (ఫైల్)

రఘునాథపల్లి: ‘నేను ఎన్నో రకాల మద్యం తాగాను.. పురుగుల మందు తాగితే చచ్చిపోతారా’ అంటూ మతిస్థిమితం సరిగా లేని ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అశ్వరావుపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన జంగిడి భాస్కర్(32), కనకతార దంపతులు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భాస్కర్ అప్పుడప్పుడు మతిస్థిమితం కోల్పోతాడు. మంగళవారం దంపతులు ఓ కూలీ మనిషితో కలిసి పత్తి చేనుకు పురుగుల మందు పిచికారీ చేసేందుకు వెళ్లారు. పత్తి చేను వద్ద భాస్కర్ నేను ఎన్నో రకాల మద్యం తాగాను.. మందు డబ్బా పట్టుకొని ఇది తాగితే చస్తారా..? అని భార్యను అడిగాడు. తాగొద్దని భార్య కనకతార చెప్పి పనిలో నిమగ్నమైంది. ఎవరూ చూడని సమయంలో పురుగుల మందు తాగిన భాస్కర్ ఇంటికి వచ్చాక స్పృహ తప్పి పడిపోయాడు. ఏం జరిగిందని భార్య అడుగగా తాను కొంచెం పురుగుల మందు తాగినట్లు చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనతో వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం


లింగాలఘణపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే


దేవరుప్పుల: మాట్లాడుతున్న ఎంపీపీ సావిత్రి

లింగాలఘణపురం: మహిళల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇందులో ప్రతి మంగళవారం మహిళలకు ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రంలో ఎంపీపీ జయశ్రీ, స్థానిక వైద్యాధికారి కరుణాకర్‌రాజు, పల్లె దవాకాణ వైద్యులు స్ఫూర్తి, అనిల్, సుస్మిత, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక క్లీనిక్‌లు

దేవరుప్పుల: మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ఆరోగ్య క్లీనిక్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి మంగళవారం మహిళల కోసం తలపెట్టిన ప్రత్యేక ఆరోగ్య క్లీనిక్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కుడికాల భాస్కర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు తలపెట్టిన ఈ క్లీనిక్‌లను మహిళలు వినియోగించుకుంటే దీర్ఘకాలిక రోగాలను దరికి చేరకుండా చేయొచ్చన్నారు. దేవరుప్పులకు మహిళా క్లీనిక్ మంజూరుపై ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి పూజ, డాక్టర్ శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ భాగ్యమ్మ, సంపూర్ణ ,సంధ్య, కవిత ,ఎఎన్‌ఎంలు వసంత, సృజన, భాగ్య ,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, రామ్మూర్తి, ఆశ వర్కర్లు, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

కిరాణా దుకాణాల్లో తనిఖీలు



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో తూనికలు, కొలుతల శాఖ అధికారులు మంగళవారం తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికలు, కొలుతల జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పలు దుకాణాల్లో తనిఖీలను చేపట్టగా కొలతలు సరిగ్గా లేకపోవడంతో కేసులను నమోదు చేశామన్నారు. దుకాణాల్లో తూకం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల బియ్యం బస్తాల విక్రయంలో తక్కువ తూకం వస్తున్నాయని పలువురు ఫిర్యాదు చేశారని, ఇక ముందు అలా కొనసాగితే దుకాణలపై చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మహిపాల్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి


జనగామ రూరల్: దీక్ష చేస్తున్న నాయకులు

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్/ లింగాలఘణపురం: ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలు మండల కేంద్రాల్లో చేపట్టిన దీక్షలు మంగళవారం కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం, స్వేరోస్ ఇంటర్‌నేషనల్ జోనల్ ప్రసిడెంట్ ఇసురం శ్రీనివాస్, నాయకులు గాదె శ్రీనివాస్, మహేష్, రాజశేఖర్, కిషోర్, భాస్కర్, నలిమెల నాగరాజు, చాడ ఏలియ, సందెన రవీందర్, నర్సింగరవి, పైసా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలు చేసుకోవద్దు


మాట్లాడుతున్న డాక్టర్ సిద్ధారెడ్డి

జనగామ: జీవితంలో ఎటువంటి సంఘటనలు ఎదురైనా.. వాటిని తట్టుకుని నిలబడే శక్తిని కూడగట్టుకోవాలే తప్ప, ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మానసిక డాక్టర్ గంగం సిద్ధారెడ్డి అన్నారు. పట్టణంలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మంగళవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. జీవితంలో సుఖదుఖాలు రెండు సమపాల్లలో ఎదురవుతూనే ఉంటాయన్నారు. ఆటుపోట్లను ఎదుర్కొని, ముందుకు వెళ్లగలిగినప్పుడే జీవితంలో ఏదైనా సాధిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ప్రసాద్ రావు, జిల్లా వైద్యాధికారి ప్రశాంత్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్, ప్రిన్సిపాల్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి


లింగాలఘణపురం: మాట్లాడుతున్న రమాదేవి


నర్మెట: మాట్లాడుతున్న సునీతాదేవి

లింగాలఘణపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులకు, గర్భిణులకు పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని సీడీపీఓ రమాదేవి కోరారు. మంగళవారం మండలంలోని నెల్లుట్ల, జీడికల్ గ్రామాల అంగన్‌వాడీల్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు సావిత్రి, హంసమ్మ, నెల్లుట్లలో టీచర్లు సురేఖ, తాజ్‌సుల్తానా పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి

నర్మెట: సరైన పౌష్టికాహారం తీసుకున్నప్పుడే రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాదేవి తెలిపారు. పోషకవారోత్సవాల్లో భాగంగా హన్మంతాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బా లింతలు, కిశోరబాలికలకు పౌష్టికాహార లోపాలతో కలిగే నష్టాలను వివరించారు. ఆకుకూరలు, రాగిజావ, జొన్నజావ, మునగ ఆకు కిచిడి, చిరుధాన్యాల వంటలతో లాభాలను వివరించారు. సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య, హెల్త్ సూపర్ వైజర్ పద్మావతి, ఏఎన్‌ఎం సునంద, అంగన్ వాడీ టీచర్లు మమత, జయలక్ష్మి, సంధ్యారాణి, రజిత, సుజాత, ఆశలు, కవిత, సునీత ఉన్నారు.

రక్తహీనత నివారణకు కృషి చేయాలి

చిల్పూరు: గర్భిణులు, మహిళలు, పిల్లల్లో రక్తహీనత నివారణకు అంగన్‌వాడీలు కృషి చేయాలని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ దూలమ్మ అన్నారు. పలుగ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణవారోత్సవాల్లో భాగంగా బలమైన ఆహారం -రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



జనగామ రూరల్: పేదలకు అవసరమైన నిత్యావసర ధరలు నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అహల్య ఎండీ షబానా విమర్శించారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు నిరసన తెలిపారు. అనంతరంలో కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకు నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మరో వైపు ఉద్యోగాలు లేక కూలీ పనులు దొరకక పేదలు అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే ధరలను అదుపులోకి తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీర రజిత, పొన్నాల ఉమా, వరలక్ష్మి, శ్రీలత, అంజమ్మ, గౌసియా, అనిత, శిరిష, మానస, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనతో పర్యావరణ పరిరక్షణ


దేవరుప్పుల: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు


పాలకుర్తిలో..

దేవరుప్పుల/చిల్పూరు: ప్లాస్టిక్ వాడకం నిర్మూలనతో పర్యావరణాన్ని పరిరక్షించొచ్చని గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మంగళవారం కోలుకొండలో నేషనల్ ప్లాస్టిక్ ఫ్రీ డే పురస్కరించుకొని పరమేశ్వర గోశాల ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులచే ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

చిల్పూరు: ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ రజితరవీందర్ పిలుపునిచ్చారు. కొండాపూర్‌లో మంగళవారం తెలంగాణ గోశాల ఫెడరేషన్ దళిత మహిళా అధ్యక్షురాలు మోతె విజయరాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

పాలకుర్తి: కొండపురంలో ప్లాస్టిక్ నిర్మూలనపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం బాలాజీ, పోతన గోశాల అధ్యక్షుడు దేవేందర్, నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయని ప్రభుత్వం



స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం కేసీఆర్ తమ ప్రభుత్వం ఏక కాలంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారే తప్ప నేటికీ రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి జువారి రమేష్ ఆరోపించారు. మండలంలోని శివునిపల్లిలో ఉన్న బరోడా బ్యాంకు ఎదుట మంగళవారం రైతులతో కలిసి నిరసన తెలిపారు. చంద్రమౌళి, దేవ, ఠాగూర్, శంకర్‌నాయక్ ఉన్నారు.

దివ్యాంగులకు డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

జఫర్‌గఢ్: దివ్యాంగులకు డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగులకు ఇళ్లు, ఇంటి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. 3 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 8 శాతానికి పెంచాలన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ.4 వేల పింఛన్ నుంచి రూ.10 వేలకు పెంచాలన్నారు. నాయకులు గంగాదరి యాదగిరి, చీపూరి రాజమ్మ, కాటకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



జనగామ రూరల్: సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నాయకుడు బాకీ వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగులు చేపడుతున దీక్ష మంగళవారం నాటికి 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిభారం అధికంగా ఉన్నా శ్రమిస్తున్న దినసరి కూలీ కూడా రావడం లేదని, తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలుపాన్నారు. ఇతర శాఖల్లో ఉద్యోగులను క్రమబద్ధీకరించిన విధంగా తమనూ చేయాలని కోరారు. రవీందర్‌రెడ్డి, దయాకర్, రమేష్, హరిలాల్, రవి, రాజయ్య, రాఘవులు, స్వప్న, పెంటమ్మసంధ్య, లలిత, మానస పాల్గొన్నారు.

నివాళి

రఘునాథపల్లి: గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ముసిపట్ల వెంకటనర్సమ్మ (64) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ నాయకులతో కలిసి గోవర్ధనగిరికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధితకుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కడియంను కలిసిన లింగంపల్లి వాసులు

చిల్పూరు: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపడమే కాకుండా కడియం శ్రీహరి గెలుపునకు కృషిచేస్తామని మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం, మహిళా, కోలాట సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం కడియం శ్రీహరిని సర్పంచ ఏదునూరి రవీందర్ ఆధ్వర్యంలో కడియంను కలిశారు. కొయ్యడ సత్తయ్య, రచ్చ రవీందర్, వెంకన్న, ప్రభాకర్, యాదగిరి, రాజయ్య, శ్యామ్ ఉన్నారు.